
# వినాయక చవితి సందర్భంగా నేడు భారీ అన్న సమారాధన.

* సిల్క్ ఫామ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబరు 16.** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని సిల్క్ ఫామ్ సెంటర్ మెయిన్ రోడ్డులో గురువారం (సెప్టెంబరు 17) భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించనున్న ఈ అన్న సమారాధనకు స్థానిక భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. భక్తులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకోవడంతో పాటు, వినాయకుని ఆశీస్సులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏజర్ల శివ ప్రకాష్, మెకానిక్ పిట్టల రాము, చల్లంగినరేష్, పెట్ల చందు, ఎస్కే కరీమ్, పృథ్వి, ముత్యాల.చిన్న పచ్చిపాల రాము, పచ్చిపాల లక్ష్మణ్ బిట్టు తదితరులు నిర్వహిస్తున్నారు.

"వినాయకుని సన్నిధిలో అన్నదానం మహత్తర సేవ" అనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ అన్న సమారాధనలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# గంగవరం కాలువకు మోక్షం

## పెన్ పవర్ ఎఫెక్ట్.. గంగవరం వంతెనకు కదలిక


పెన్ పవర్ 24 NEWS
పెన్ పవర్

గంగవరం వంతెన గల్లంతు.. రాకపోకలు బంద్

ప్రధాన రహదారి కావడంతో తీవ్ర ఇబ్బందులు.. శాశ్వత వంతెన నిర్మించాలని డిమాండ్

గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 12: అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలకు గూడెంకొత్తవీధి మండలం దారకొండ పంచాయతీ గంగవరం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన శనివారం తెల్లవారుజామున కొట్టుకుపోయింది. దీంతో గంగవరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి.దారకొండ--గంగవరం మీదుగా ఆంధ్ర--ఒడిశా సరిహద్దుకు వెళ్లే ఈ రహదారి అనేక గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు, వైద్య సేవలు, విద్య, ఇతర అత్యవసర అవసరాల కోసం రాకపోకలు సాగించే ప్రధాన మార్గంగా ఉంది. కీలకమైన ఈ రహదారిపై వంతెన కొట్టుకుపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో పలుమార్లు తాత్కాలిక వంతెనలు ఏర్పాటు చేసినప్పటికీ వరదలకు కొట్టుకుపోతున్నాయని స్థానికులు తెలిపారు. వంతెన సమస్యపై పలుమార్లు అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతులు అందించినా శాశ్వత పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఈ ప్రధాన రహదారిపై గంగవరం వద్ద శాశ్వత వంతెన నిర్మించాలని గిరిజనులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

epaper.penpower.in | 2026-09-13 | Page: 3
For more details, visit epaper.penpower.in



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** గూడెంకొత్తవీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలోని గంగవరం కాలువపై వంతెన సమస్యకు ఎట్టకేలకు కదలిక వచ్చింది. గంగవరం వంతెన కొట్టుకుపోయి గిరిజన గ్రామాల రాకపోకలు స్తంభించిన అంశంపై వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఇటీవల భారీ వర్షాలకు తాత్కాలిక వంతెన సైతం కొట్టుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను వెంటనే చర్యలు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించాలని ఆదేశించినట్లు సమాచారం. గతంలో నిర్మించిన వంతెన వర్షాలకు దెబ్బతినడంతో కొన్నేళ్లుగా ప్రతి వర్షాకాలంలో తాత్కాలిక వంతెనలపైనే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. తాజాగా తాత్కాలిక వంతెన కూడా కొట్టుకుపోవడంతో ఆంధ్రా--ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని పలు గ్రామాలకు రాకపోకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.శాశ్వత వంతెన నిర్మాణానికి సుమారు రూ.2 కోట్ల వరకు అంచనా వ్యయంతో పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు ప్రారంభించినట్లు తెలిసింది. శాశ్వత వంతెన నిర్మాణానికి సమయం పట్టే అవకాశం ఉండటంతో, అప్పటివరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక వంతెనను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు గంగవరం కాలువను పరిశీలించి పనులను ప్రారంభించారు. తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను స్థానిక గుత్తేదారు చీర్ల రమేష్ చేపట్టారు. అధికారుల చర్యలతో రాకపోకలు పునరుద్ధరించేందుకు మార్గం సుగమమైంది.గంగవరం వంతెనకు శాశ్వత పరిష్కారం లభిస్తే వర్షాకాలంలో ఏటా ఎదురవుతున్న రాకపోకల సమస్యకు శాశ్వతంగా తెరపడుతుందని స్థానిక గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

# చింతపల్లిలో కుంకుమ పువ్వుకు సాగుకు పెస కమిటీ తీర్మా నం.

**చౌడుపల్లి పంచాయితీ, చెరువు వీధి గ్రామస్తులకు భారీ ఊరట.**



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 16.** చింతపల్లిలో కుంకుమ పువ్వు సాగు చేసేందుకు వీలుగా పె సా కమిటీ తీర్మానం ఏకగ్రీవంగా చేసింది.ప్రత్యామ్నాయ భూమిగా డైరీ నగర్ ఐటిడిఏ నియంత్రణలో ఉన్న పోరంబోకు భూమిని పెస కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు.చింతపల్లి మండలం చింతపల్లి పంచాయితీ రెవెన్యూ లో ఐటిడిఏ ఆధీనంలో ఉన్న సర్వేనెంబర్ 1 పోరంబోకు భూమి 30 ఎకరాలు ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఆదేశాల మేరకు కుంకుమ పువ్వు సాగుకు అనుకూలమని భావించి చింతపల్లి పెస కమిటి మండల సభ్యులు తీర్మానం చేయడం జరిగింది. ఈ సాగు ద్వారా అనేకమంది గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పీసా కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో
పేసా మండల అధ్యక్షులు దూరి రామకృష్ణ, పెస సెక్రెటరీ ముత్యం సత్యనారాయణ, గ్రామ కమిటీ వైస్ ప్రెసిడెంట్ గాంధీ పడాల కోరాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న గోవిందు, చౌడుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర మధు ఇతర కమిటీ సభ్యులు చింతపల్లి మండల తాసిల్దార్ వారికి తీర్మాన పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

# పట్టాల పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

**26,426 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ**

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 16:** ముఖ్యమంత్రి చేతుల మీదుగా సెప్టెంబర్ 19వ తేదీన 26,426 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనున్న నేప థ్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం లో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ప్రధాన వేదిక, లబ్ధిదారుల గ్యాలరీలు, వాహనాల పార్కింగ్, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతి తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భారీ సంఖ్యలో లబ్ధిదారులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే లబ్ధిదారు లకు భోజన వసతి కల్పించడంతో పాటు, రవా ణా సౌకర్యాలు, మార్గదర్శకాలు, అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని సూ చించారు. లబ్ధిదారులు తమకు కేటాయించి న ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా తగినంత మంది సిబ్బందిని నియమించాలని అన్నారు.
అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యం, రవాణా, పార్కింగ్, భోజనం, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై చర్చించారు. వీఐపీలు, ప్రజాప్రతిని ధులు, లబ్ధిదారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.
పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం, వైద్య సదుపాయా లు, విద్యుత్, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
ఏర్పాట్ల పరిశీలనలో స్థానిక ఎంపీ ఎం.భరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీ మణికంఠ, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహా గణపతి నిమజ్జనం



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** మండలంలోని జర్రెల పంచాయతీ జె.కొత్తూరు గ్రామంలో మూడు రోజులుగా నిర్వహించిన గణపతి ఉత్సవాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ముగిశాయి. చివరి రోజు శ్రీ మహా గణపతి విగ్రహాన్ని భక్తుల నామస్మరణల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, స్వామివారి సేవకుడు పొత్తూరు విష్ణుమూర్తి మాట్లాడుతూ మూడు రోజుల పాటు గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని తెలిపారు. ప్రతిరోజూ ధూపదీప నైవేద్యాలు సమర్పించడంతో పాటు వేదమంత్రాలతో శ్రీలక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. చివరి రోజు గ్రామంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గణపతి నిమజ్జన ఊరేగింపును ఎలాంటి ధ్వనివర్ధక పరికరాలు ఉపయోగించకుండా, నామస్మరణలు, నగర సంకీర్తనతో భక్తిపూర్వకంగా నిర్వహించడం ఈ వేడుకల ప్రత్యేకతగా నిలిచింది. భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో జె.కొత్తూరు గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలపై రాజకీయ పార్టీల నాయకులతో అధికార్లు సమావేశం...!




**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 16:** రానున్న స్థానిక ఎన్నికలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి కొయ్యూరు మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మండల అధికార్లు సమావేశం నిర్వహించారు.ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం డివిజనల్ పంచాయితీ అధికారి కుమార్,ఎంపీడీవో జీడివి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు , తహసీల్దార్ ప్రసాదరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ ల ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న 33 పంచాయితీల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ అధికారి కుమార్ ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 43,711 మంది ఓటర్లు కలిగి ఉన్నట్లు తెలిపారు. మొత్తం 60 పోలింగ్ బూత్ లు ఉండగా సగటున -729 మంది ఓటర్లు ఉండాలని తెలిపారు.ఇప్పటికే ముసాయిదా జాబితా ప్రకటించినట్టు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ బూత్ లు పరిశీలన చేశామన్నారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపండి అని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు.మండలంలో అన్ని ప్రాంతాల్లో నుంచి ఆన్నీ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ సీటును దళితులకు కేటాయించాలి



**జనసేన నేత పెద్దాడ రమణ డిమాండ్**

**విశాఖ దక్షిణం,పెన్ పవర్, సెప్టెంబర్ 16** :విశాఖపట్నం మహానగర పాలక సంస్థ మేయర్ పదవిని జనాభా ప్రాతిపదికన దళితులకు కేటా యించాలని దళిత సంఘాల నాయకులు, జన సేన నేత పెద్దాడ రమణ డిమాండ్ చేశారు. డా బా గార్డెన్స్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్ర హం వద్ద బుధవారం ఉదయం దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దాడ రమణ మాట్లాడుతూ, సామాజికంగా వెనుకబ డిన దళితులకు రాజకీయాల్లో సముచిత ప్రాతి నిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో దళితు లకు డిప్యూటీ మేయర్ పదవి కల్పించిన విష యాన్ని ఆయన ప్రస్తావించారు. అదే విధంగా ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా దళితులకు మేయర్ పదవి కేటాయించి అవకాశం కల్పించాలని కోరారు. దళితులకు అన్యాయం జరగకుండా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.రానున్న నామినేషన్ ప్రక్రియలో దళిత నాయకులు ముందుకు రావాలని పిలుపుని చ్చిన పెద్దాడ రమణ, తాను కూడా గత 20--25 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని, మేయర్ పదవికి తాను అర్హుడినని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మేయర్ పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు టేకుమూడి కృష్ణను పరామర్శించిన సిపిఐ బృందం



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 16 :** గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు టేకుమూడి కృష్ణను సిపిఐ పార్టీ బృందం బుధవారం పరామర్శించారు. టేకుమూడి కృష్ణ స్వగ్రామమైన రాజేంద్రప్రసాద్ లో తన నివాసంలో ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. డాక్టర్ల ను ఎప్పటికప్పుడు సంప్రదించి వారి సూచనలు సలహాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, మండల సమితి సభ్యులు వియ్యపు నానాజీ, ఎంవి వి.సత్యనారాయణ పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సత్తా చాటుతుంది..





- మండల అధ్యక్షుడు సతక బొంజుబాబు
- ప్రతి కార్యకర్త గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 16 :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం. స్థానిక ఎన్నికల గెలుపే ధ్యేయంగా పనిచేయాలి.. మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు, కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొని రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులను చైతన్యపరిచి ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఇకపై ప్రతి గ్రామంలో కార్యాచరణ ముమ్మరం స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ప్రతి గ్రామం, ప్రతి పంచాయతీ, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ శ్రేణులు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తల సమన్వయ సమావేశాలు నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి బూత్‌కు బాధ్యులను నియమించి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నాయకులు దిశానిర్దేశం చేయాలి.. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి.. ప్రతి బూత్‌ను బలోపేతం చేయాలి.. స్థానిక ఎన్నికల విజయమే లక్ష్యంగా టీడీపీ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలి అని సమావేశంలో స్పష్టమైన కార్యాచరణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశం ముగింపు సందర్భంగా జై తెలుగుదేశం.జై కార్యకర్త అంటూ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం హోరెత్తింది. కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వెల్లివిరియగా, స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## గిరి రైతుల పొలాలలో ఆనందంగా జోల్డా పండుగ..

- పొలాల్లో కొమ్మలను నాటి.
- పండగను చేసుకున్న గిరి రైతులు.



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజక వర్గం హుకుంపేట మండలం. జోల్డా పండుగ అంటే రైతులందరూ తమ తమ పొలంలో వరి రాగులు నాట్లు పూర్తయిన తర్వాత. అడవిలోని పలు రకాల చెట్ల కొమ్మలను తీసుకొచ్చి తమ తమ ఇష్టమైన దేవతలకు కొలిచి ఆ మొక్కలకు అక్షింతలను కట్టి. వారి వారి పొలాలలో వాటిని. రైతులు పొలాలలో నాటుతారు తద్వారా అడవి తల్లి సరైన సమయంలో వర్షాలను ఇస్తుందని అలాగే పంటకు చీడపురుగుల వంటివి రాకుండా కాపాడుతుందని పంట కూడా సరైన సమయానికి చేతులకు అందుతుందని విస్తారమైన పంట వస్తుందని పూర్వకాలం నుంచి తరాలుగా గిరిజన సాంస్కృతి గా వస్తుందని కులమతాల అతీతంగా ప్రతి రైతు ఈ పండుగను జరుపుకుంటారని స్థానిక రైతులు అన్నారు. ఈ జోల్డా పండుగను ప్రతి గిరిజన రైతు ఎంతో ఇష్టంగా సంతోషంగా జరుపుకుంటారు.

## గిరిజన ఒంటరి మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేసింది...!

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ప్రక్రియలో గిరిజనులకు అన్యాయం



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్16:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం లో గిరిజన ఒంటరి మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేసిందని కొయ్యూరు మండల " పీసా" మాజీ మండల ప్రధాన కార్యదర్శి గోకిరి చిన్నారావు, "పీసా"మాజీ మండల ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు ప్రకటనలో ఆరోపించారు. గత ప్రభుత్వం ఒంటరి మహిళలకు 35 , ఏళ్ల వయస్సు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వగా, ఇప్పుడున్న ప్రభుత్వం 50, ఏళ్ళకు పరిమితం చేసిందని అన్నారు. దీనివలన ఏజెన్సీ గిరిజన ఒంటరి మహిళలు అవగాహనలేక కాళ్లు అరిగేలా అధికారులచుట్టు తిరుగు తున్నారని, గిరిజనులకు 50, ఏళ్ళకు పెన్షన్, ఉన్నప్పుడు ఒంటరి మహిళా సర్టిఫికెట్ దేనికి?అని, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఏమి న్యాయం చేసినట్టు? అని,ఈ విషయం లో ప్రభుత్వం గిరిజన మహిళలకు న్యాయం జరిగేలా పునరాలోచన చెయ్యాలని,ప్రభుత్వాన్ని వారు కోరారు.

## వాహనదారులందరూ తప్పనిసరిగా అన్ని పత్రాలను కలిగి ఉండాలి.

- చింతపల్లి వారపు సంతలో వాహనతనిఖీలు.
- ఎస్సై వీరబాబు నేతృత్వంలో జోరుగా వాహనాల తనిఖీలు.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 16.** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి వారపు సంత లో స్థానిక ఎస్సై జి. వీరబాబు ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. గిరిజన ప్రాంతమైన చింతపల్లిలో ప్రతివారం జరిగే సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు, వ్యాపారులు వాహనాల్లో వస్తుంటారు. ఈ క్రమంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగాపోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సంతకు వచ్చే ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర రవాణా వాహనాలను నిలిపివేసి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. హెల్మెట్ ధరించని వారికి, సరైన పత్రాలు (ఆర్‌సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్) లేని వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చి, నిబంధనలు ఉల్లంఘించిన పలువురికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రహదారి భద్రత అత్యంత కీలకమని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే సంత రోజుల్లో రద్దీని ఆసరాగా చేసుకుని చోరీలు, అక్రమ రవాణాకు పాల్పడేందుకు యత్నిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, పోలీసుల తనిఖీలకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిగ్నల్ లేక అల్లాడుతున్న దేగలపాలెం



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** గూడెం కొత్త వీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ పరిధిలోని దేగలపాలెం గ్రామంలో సెల్‌ఫోన్ సిగ్నల్ లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ కె. రామకృష్ణ తెలిపారు. అత్యవసర సమయాల్లో ఫోన్ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులు, రైతులు, గర్భిణులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.సిగ్నల్ సమస్యపై స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందించినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదన్నారు. గతంలో జియో టవర్ ఏర్పాటుకు సర్వే నిర్వహించినప్పటికీ నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకుని దేగలపాలెంలో త్వరగా సెల్ టవర్ ఏర్పాటు చేసి సిగ్నల్ సౌకర్యం కల్పించాలని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా కాగితపు సంచుల తయారీపై శిక్షణ




**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడే కాగితపు సంచుల తయారీపై విద్యార్థులకు నెలరోజుల శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో బుధవారం ప్రారంభించారు. కళాశాల ఆధ్వర్యంలోని వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సత్యనారాయణ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 15 వరకు నెలరోజుల పాటు శిక్షణ కొనసాగనుంది. ఈ శిబిరంలో 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు కాగితపు సంచుల తయారీపై శిక్షణ అందించనున్నారు.ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను తగ్గించడంతో పాటు, పర్యావరణహితమైన కాగితపు సంచుల తయారీపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఈ శిక్షణ శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. కాగితపు సంచుల తయారీ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించనున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస పాత్రుడు, పి. కోటేశ్వరరావు, ఎం. రాధాకుమారి, ఇ.వి. జయలక్ష్మి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీకి నూతన ఎస్ఓగా లావణ్య సరస్వతి




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** మండలంలోని దేరాల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, కళాశాల నూతన ప్రత్యేక అధికారి (ఎస్ఓ)గా గొర్లే లావణ్య సరస్వతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఓగా పనిచేసిన నాగలక్ష్మి బదిలీ కావడంతో తెలుగు ఉపాధ్యాయురాలు జి. విజయకుమారి ఇన్‌చార్జ్ ఎస్ఓగా విధులు నిర్వహించారు. ఆమె నుంచి లావణ్య సరస్వతి బాధ్యతలు స్వీకరించారు.దారకొండ గ్రామానికి చెందిన లావణ్య సరస్వతి గతంలో చింతపల్లి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన నియామకాల కౌన్సెలింగ్‌లో ఓపెన్ కేటగిరీలో జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి జీకేవీధి కేజీబీవీ ప్రిన్సిపల్‌గా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా లావణ్య సరస్వతి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా చదువు మధ్యలో నిలిచిపోయిన విద్యార్థినులను తిరిగి విద్యావ్యవస్థలోకి తీసుకువచ్చి, వారి భవిష్యత్తుకు బాటలు వేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

## పోస్కో చట్టం పై అవగాహన కార్యక్రమం





**గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 16:** విశాఖపట్నం సౌత్ సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులు విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు మరియు సౌత్ సబ్ డివిజన్ ఏసిపి ఆధ్వర్యంలో దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇస్లాంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ కోసం క్రైమ్ ఎగైనెస్ట్ విమెన్ కోసం, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా పోస్కో మరియు సమాజంలో స్త్రీలపై జరిగే ఆకృత్యాలు వాటిపై వారు ఎలా స్పందించాలి అనే తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా పిఎస్ నుంచి ఎస్ ఐ రాజారావు , సౌత్ శక్తి టీం సభ్యులైన ఎ ఎస్ ఐ వినయ్ మరియు కానిస్టేబుళ్లు హేమ సుందర్ స్పందన కొండలరావులు పాల్గొన్నారు.

## భూ సమస్యలకు పునఃసర్వేతో పరిష్కారం

### తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** మండలంలో చేపడుతున్న భూముల పునఃసర్వేకు ప్రజలు, రైతులు సహకరించాలని గూడెంకొత్తవీధి తహశీల్దార్ హెచ్. అన్నజీరావు కోరారు. బుధవారం రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెంలో జరుగుతున్న పునఃసర్వే పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూముల వివరాలను సరిచేసుకునేందుకు పునఃసర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే సమయంలో భూములకు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే, నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

# అగ్రిమెంట్లు, ఫోర్జరీ సంతకాలపై విచారణ.



**నేరుగా రైతుల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 16.** అల్లూరి సీతారామరాజు జిల్లా,చింతపల్లి మండలం, వర్తనపల్లి గ్రామంలో పీఎన్పీ సంస్థ అగ్రిమెంట్లకు సంబంధించి ఫోర్జరీ సంతకాలు చేశారంటూ ఆయా గ్రామాల ప్రజలు, రైతుల నుండి అందిన ఫిర్యాదులపై ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత బుధవారంనేరుగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. పీఎన్పీ సంస్థ ఒప్పందాలపై జరుగుతున్న మోసాలు, నిజానిజాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధితులక్షేమం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆమె భరోసా కల్పించారు. వర్తనపల్లి గ్రామంలో మౌలిక వసతులపై దృష్టి.ఈ విచారణ సందర్భంగా వర్తనపల్లి గ్రామానికి చెందిన రైతులు మరియు ప్రజలు తమ గ్రామ సమస్యలను ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు, పాఠశాలల సమస్య (స్కూల్స్ సమస్య) తదితర అనేక సమస్యలతో తాము పడుతున్న ఇబ్బందిని వారు వివరించారు.గ్రామస్తులు తెలిపిన సమస్యలను శ్రద్ధగా ఆలకించిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత స్పందిస్తూ వర్తనపల్లి గ్రామంలో ఉన్న స్కూల్స్ సమస్యను, తాగునీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పీఎన్పీ సంస్థ ఫోర్జరీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## భక్తిశ్రద్ధలతో గణేశుని నిమజ్జనం.

**దాదాపు 1000 మందికి పైగా అన్నసంతర్పణ.**



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 16** : అల్లూరి సీతారాముల జిల్లా హుకుంపేట మండలం భారపల్లి గ్రామంలో వినాయకుడు వేడుక సందర్భంగా టిఆర్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు తర్మంగి.మత్స్యరాజు ఆధ్వర్యంలో అన్న సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం బారామోస్య పంచాయతీ భారపల్లి గ్రామంలో వాడ వాడ వినాయక చవితి సంబరాలు ఘనంగా నిర్వహించారు వినాయకుడి భక్తి శ్రద్ధతో పూజించారు వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధతో పూజించి వారి వారి భక్తిని చాటుకున్నారు బుధవారం నాడు ఘనంగా ఈ అంత అన్నసంతర్పణ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా టి.ఆర్ హ్యూమన్ రైట్స్ ఎండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఫౌండర్ మరియు నేషనల్ చైర్మన్ తర్మంగి.మత్య రాజు రాజు ఆధ్వర్యంలో సుమారుగా1000 మంది హుకుంపేట పరిసర ప్రాంతాలు భక్తులకు అన్నసంతర్పణ. చేయడం జరిగింది ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా అల్లూరి సీతారామరాజు జిల్లా డిప్యూటీ డి ఈ ఓ సోమెలి.చెల్లయ్య హాజరవడం అయ్యారు మరియు కూటమి నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


## పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల సమ్మతి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16**:ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరణ కార్యక్రమాన్ని గూడెంకొత్తవీధి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల వివరాలను పరిశీలించారు. అన్ని పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించి, కేంద్రాలు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. ఎటువంటి అభ్యంతరాలను వ్యక్తం చేయలేదు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో ఇమ్మానియేల్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి.....

- **పోలింగ్ కేంద్రాల నిర్వహణపై రాజకీయ పార్టీల అభిప్రాయాల సేకరణ......**
- **మండల అభివృద్ధి అధికారి ఎం.సత్య శ్రీనివాస్....**



**నాతవరం,పెన్ పవర్ (సెప్టెంబర్ 16):**ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా,పారదర్శకంగా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులకు సహకరించాలని నాతవరం ఎంపీడీవో ఎం. సత్య శ్రీనివాస్ కోరారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకునేందుకు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో టీడీపీ, వైఎస్సార్సీపీ, బీజేపీ, జనసేన పార్టీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల నిర్వహణ, సౌకర్యాలు, ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. మండలంలోని వివిధ పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన డ్రాఫ్ట్ జాబితాలను ప్రదర్శించినట్లు తెలిపారు.2021లో జరిగిన ఎన్నికల్లో మండలంలో 64 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రస్తుతం 65 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,000 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా కేంద్రాల విభజన చేపట్టినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల ఎంపిక, నిర్వహణ లేదా ఇతర ఏర్పాట్లపై రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోరారు. దీనిపై సమావేశానికి హాజరైన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల నిర్వహణపై తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని తెలిపారు.ఈ సమావేశంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి,మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మండల బీజేపీ అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి, మండల తెలుగు యువత అధ్యక్షులు పోలుపర్తి సాయి, మండల జనసేన అధ్యక్షుడు వెలగల వెంకటరమణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గా నగర్ బాల సిద్ది వినాయక యంగ్ బాయ్స్ చవితి మహోత్సవం





**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 16:** జీవీఎంసీ 12వ వార్డు కనకదుర్గ నగర్ లో బాల సిద్ధి వినాయక యంగ్ బాయ్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలలో వినాయకుని విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం అనంతరం దీపారాధన, మూడవరోజు బుధవారం మధ్యాహ్నం అన్న సమారాధన సాయంత్రం వినాయకుని లడ్డు వేలం పాట,తిరువీధి ఊరేగింపు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు..
ఈ కార్యక్రమాలకు కనకదుర్గ నగర్ బాలల ఆధ్వర్యంలో పెద్ద యొక్క సహాయ సహకారాలతో మూడు రోజులు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అన్న సమారాధన కార్యక్రమానికి సమీప ప్రాంత ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## టీడీపీ మండల అధ్యక్షుడు కొండలరావుకు జనసేన నేతల పరామర్శ



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:**ఇటీవల బుదరాళ్ల ఘాట్‌లో రోడ్డు ప్రమాదానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గూడెంకొత్తవీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పొత్తూరు కొండలరావును జనసేన పార్టీ నాయకులు బుధవారం పరామర్శించారు.జనసేన పార్టీ అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక సభ్యుడు గొర్లే వీర వెంకట్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, ఐటీ ఇన్‌చార్జ్ కొయ్యం ఇమ్మానియేలు (సిద్దు), సీనియర్ నాయకులు గబులంగి గణేష్, గడుతూరి పరమేష్ తదితరులు కొండలరావును కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కొండలరావు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొండలరావు ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకు మేలు:-ఎమ్మెల్యే పల్లా



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, సెప్టెంబర్16** కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కోరారు. గాజువాక నియోజకవర్గం కూటమి నేతల ఆత్మీయ సమావేశం యాదవ జగ్గరాజుపేట,గ్రీన్ సిటీ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించారు.నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంతో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు.కూటమి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నింటిని గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రతిఒక్కరు కృతజ్ఞతలు తెలపాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీల్లో కష్టపడి పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. మహా విశాఖ నగర పాలక సంస్థ ఎన్నికల్లో కూటమి జెండా ఎగరాలని ఇందుకోసం కూటమి నేతలందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికకు ముందు ఆశావహులతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు.మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి హయాంలో జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరించాలని, ఈ రెండేళ్ల కాలంలో కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోనతాతారావు, బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు,మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,మాజీ కార్పొరేటర్లు,కూటమి సీనియర్ నేతలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చింతపల్లి మండలంలోని 77 పోలింగ్ బూత్‌లలో "ఆశీర్వాద దీపం" కార్యక్రమం.

**చింతపల్లి బిజెపి యువ మోర్చా అధ్యక్షులు దేపూరి సోమలింగం.**



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 16.** నేడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ చింతపల్లి మండల యువ మోర్చా అధ్యక్షులు దేపూరు సోమలింగం తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చింతపల్లి మండలంలోని 17 పంచాయతీల పరిధిలో ఉన్న 77 పోలింగ్ బూత్‌లలో కార్యకర్తలు, ప్రజలు తమ ఇళ్ల వద్ద సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు దీపాలు వెలిగించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని ఆయన కోరారు.దేశ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ప్రతి బూత్‌లో విజయవంతంగా నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
ప్రతి ఇంటా ఒక దీపం -- దేశ సేవకు ఒక ఆశీర్వాదం అనే స్ఫూర్తితో చింతపల్లి మండల ప్రజలు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని "ఆశీర్వాద దీపం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేపూరు సోమలింగం కోరారు.

## సిగనాపల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16**:మండలంలోని దామనపల్లి పంచాయతీ సిగనాపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలను మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తుల నామస్మరణల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూ ప్రసాదానికి వేలం పాట నిర్వహించగా రూ.10,116లకు మాజీ ఎంపీపీ సాగిన బాలరాజు, ఆయన సతీమణి సాగిన పెంటమ్మ దంపతులు లడ్డూను దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో జీకేవీధి మండల ధర్మ ప్రచారక్ వి. వీరస్వామి, పీసా కమిటీ సభ్యులు సాగిన రాధాకృష్ణ, సాగిన రామ్మూర్తి, గ్రామ పూజారి సాగిన లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ సాగిన కాంతకుమారి, గ్రామ మునసబు సాగిన జోగిపడాల్, సాగిన బాలకృష్ణ, పాతని శ్రీకాంత్, సాగిన కృష్ణ పడాల్, వండలం తెల్లనదొర తదితరులు పాల్గొన్నారు.


## అర్హులైన వారికి పెన్షన్ నమోదు అవకాశం

**రింతాడ పంచాయతీలో 98 శాతం పెన్షన్ నమోదు పూర్తి**



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16**:రింతాడ పంచాయతీ పరిధిలోని ఏబులం-2 స్వర్ణ గ్రామంలో నూతన పెన్షన్ల నమోదు ప్రక్రియ 98 శాతం పూర్తయినట్లు డిజిటల్ అసిస్టెంట్ గడుతూరి కుమారస్వామి తెలిపారు.బుధవారం గ్రామంలో పెన్షన్ నమోదు ప్రక్రియను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ పరిశీలించారు. నమోదు ప్రక్రియ జరుగుతున్న తీరుపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ కుమారస్వామి మాట్లాడుతూ ఇప్పటివరకు 98 శాతం దరఖాస్తుల నమోదు పూర్తయిందని తెలిపారు. ప్రభుత్వం పెన్షన్ దరఖాస్తుల గడువును సెప్టెంబర్ 18 వరకు పొడిగించినందున, అర్హులైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## రింతాడలో విస్తృతంగా వాహనాల తనిఖీలు




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:**మండలంలోని రింతాడ వద్ద జాతీయ రహదారిపై గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.
హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ ధరించకుండా, సరైన వాహన ధ్రువపత్రాలు లేకుండా ప్రయాణించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని ఎస్సై కోరారు.

## వెన్నుపోటు పార్టీ వెన్నుపోటు పాలన పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖ దక్షిణం పెన్ పవర్ సెప్టెంబర్ 16 :**రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలకు వాస్తవాలను వివరించాలని వైసీపీ దక్షిణ నియోజకవర్గ నాయకుడు వాసుప ల్లి గణేష్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చా రు. బుధవారం అసీలమెట్టలోని పార్టీ కార్యాల యంలో దక్షిణ వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి 'వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు 'సూపర్ సిక్స్', 'సూపర్ సెవెన్' పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శిం చారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తామని, దక్షిణ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు విశాఖ ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దక్షిణ నియోజ కవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం నిలిచిపోయిన పనుల వివరాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. జీవీఎంసీ కౌన్సిల్‌లో 54 ఎకరాల విలువైన భూములను ఎంపీ విద్యాసంస్థకు కట్ట బెట్టే ప్రయత్నాన్ని వైసీపీ అడ్డుకుందని ఆయన పేర్కొన్నారు. రానున్న జీవీఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి వార్డులో బూత్ కమిటీ లను బలోపేతం చేయాలని, పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెం ట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు కోడి గుడ్ల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, పచ్చిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు. వార్డు అధ్యక్షు లు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మాడెం మంచినీటి సమస్యపై అధికారుల పరిశీలన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16**:దామనపల్లి పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో మాడెం గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై అందిన అర్జీకి అధికారులు స్పందించారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టే క్రమంలో బుధవారం గ్రామంలోని మంచినీటి వాటర్ ట్యాంకును పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్‌రావు, పంచాయతీ కార్యదర్శి ఆర్. లక్ష్మితో కలిసి వాటర్ ట్యాంకును పరిశీలించి నీటి సరఫరాకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సీదరి రమణమూర్తి, సీదరి మత్స్యరాజు, పాంగి ధారబాబు, బురిడీ నాగరాజు, బురిడీ సత్తిబాబుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కె.కె. రాజు



**విశాఖ, పెన్ పవర్, సెప్టెంబర్ 16 :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని విశాఖపట్నం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు కె.కె. రాజు మర్యాదపూర్వకంగా కలిశా రు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భం గా విశాఖపట్నం జిల్లాలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, పార్టీ కమిటీల నిర్మాణం తదితర అం శాలపై చర్చించినట్లు తెలిసింది. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తల ఐడీ కార్డుల వెరిఫికేష న్, పంపిణీ ప్రక్రియపై కూడా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. జిల్లాలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం.

# వార్డులపై వైసీపీ గురి.



- జీవీఎంసీ బరిలో సత్తా చాటేందుకు వైసీపీ వ్యూహం
- వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 16 :**జీవీఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఆశీలమెట్టలోని పార్టీ కార్యాలయంలో కార్పొరే టర్లు, డివిజన్ ఇన్‌చార్జులు, బూత్ కమిటీ స భ్యులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, గత జీవీఎంసీ కౌన్సిల్‌లో దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి బలమైన పట్టు ఉందన్నారు. ఇటీవల కొంతమంది కార్పొరే టర్లు పార్టీ మారినప్పటికీ, నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో దక్షిణ నియోజక వర్గంలోని 20కి పైగా వార్డుల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తల కు దిశానిర్దేశం చేశారు. ప్రతి వార్డులో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హ యాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాల ని, క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత ను పార్టీకి అనుకూలంగా మలుచుకునేలా క్షేత్ర స్థాయిలో పనిచేయాలని ఆయన సూచించిన ట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను, ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు తోట పద్మావతి, పచ్చిపల్లి రాము, పద్మనాభం అమ్మాజీ, హేమలత తదితరులు పాల్గొన్నారు. వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు, దస్మాంతుల మాణిక్యాలరావు, పిన్నింట్ల రాజారెడ్డి, ఆలుపున కనకరెడ్డి, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, భీశెట్టి ప్రసాద్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆదివిష్ణు, రాష్ట్ర నాయకులు లండ రమణ, దశమంతులు చిన్ని, సలాది భాను, షబీర బేగం, ఈతలపాక విజయభాస్కర్, వేలంగిని రావు తదితరులు హాజరయ్యారు. జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు సనపల రవీంద్ర, వడ్డది దిలీప్, సకల భక్తుల ప్రసాద్, ఉపాధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వార్డు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డేరాలలో ఘనంగా సిద్ధి వినాయక అన్నసంతర్పణ



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 16:**గూడెంకొత్తవీధి మండలం, గూడెంకొత్తవీధి పంచాయతీ పరిధిలోని డేరాల గ్రామంలో సిద్ధి వినాయక అన్నసంతర్పణ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నసంతర్పణ ఏర్పాటు చేసి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమానికి గూడెంకొత్తవీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు, ఎస్సై సురేష్, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్, ఏపీఆర్ కళాశాల సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది, గూడెంకొత్తవీధి కేంద్రం ప్రతినిధులు హాజరయ్యారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. మాజీ సర్పంచ్ నారాయణమ్మ, పీసా ఉపాధ్యక్షుడు లకే రామచంద్రుడు, మహిళలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎత్తున గణపయ్య నిమజ్జనం వేడుకలు





- సెల్లుంపుట్టు, దేగలపుట్టు గ్రామల సంయుక్త గణపయ్యను ఘనంగా నిమజ్జనం.
- భారీ ఎత్తున డీజే సౌండుతో మహిళలు దింసా ఆట, పాటలతో భారీ ఊరేగింపు.
- విగ్రహ దాతకు, పెద్దలకు ఇరు గ్రామాల ప్రజలు ఘన సత్కారం.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 16.**వినాయక చవితి ఊరేగింపు, వినాయక నిమజ్జనం ముంచంగిపుట్టు మండలంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా జరుగుతోంది. సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వేడుకలో పూజల అనంతరం స్వామివారిని గంగమ్మ ఒడికి చేర్చే ఈ యాత్రలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ భారీ ఊరేగింపుల్లో కనిపించే భారీ విగ్రహాలు, మట్టి గణపతుల నిమజ్జనంలో డాన్సులు, డిజె ధ్వనులు, యువత డప్పుల వాయిద్యాలు, యువత స్టెప్పులు, దింసా నృత్యాలు మరియు ఆధ్యాత్మిక గీతాల నడుమ ఉత్సాహంగా నృత్యాలు, భక్తుల కోలాహలం, ప్రసాదాల వేలం, ఊరేగింపు పొడవునా లడ్డూ ప్రసాదాల వేలం పాటలు హోరాహోరీగా సాగాయి. భక్తులు గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా" అంటూ జైత్రయాత్రలా ముందుకు సాగారు. కొన్ని గ్రామాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలు ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల పరిధిలోగల జర్రెల గ్రామ పంచాయతీకి చెందిన సెల్లుంపుట్టు, దేగలపుట్టు గ్రామలలో సంయుక్తంగా నిర్వహిస్తున్న వినాయక చవితి పండుగకు దేగలపుట్టు గ్రామానికి చెందిన గుంట గోపాల్, ప్రభ దంపతులు సిద్ధి వినాయకుని విగ్రహాన్ని విరాళంగా సమర్పించారు. బుధవారం అత్యధిక సంఖ్యలో సుజనగెడ్డలో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. కాగా వినాయక చవితి సందర్భంగా సెల్లుంపుట్టు, దేగలపుట్టు గ్రామస్తులు విగ్రహ దాత గుంట గోపాల్ దంపతులకు, గ్రామ నాయుడు కోడ దస్మోత్ కు, గ్రామ చలను గంపరాయి రామన్నకు, పెద్దలు లక్ష్మణరావు, లచ్చూ, రామారావులకు, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర సుబ్బారావు, వైసిపి పార్టీ నాయకులు గరాల రాంప్రసాద్, జర్రెల పంచాయతీ వైసీపీ నాయకుడు నాయకం సురేష్ కుమార్, పాంగి ఆనందరావు లను ఆదివాసి గిరిజన సాంప్రదాయబద్ధంగా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ కేంద్రంలో టిడిపి పిఎసిఎస్ ఛైర్మన్ సామల బాబుజి, విఆర్ఓ సిహెచ్ రమేష్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం.







**పార్టీల నేతలకు స్థానిక ఎన్నికల ఓటర్ల జాబితా పోలింగ్ స్టేషన్ల వివరాలు వెల్లడించిన ఎంపీడీవో.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ రామరాజు వర్మ అన్ని పార్టీల నేతలతో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నేతలతో ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎంపీటీసీ, గ్రామపంచాయతీల ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లను, ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. తాము ప్రచురించిన పోలింగ్ స్టేషన్లు, ఓటర్ ల జాబితాలు పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల అధికారులు ప్రకటించిన వివరాల ప్రకారం ఏలేశ్వరం మండలంలో 12 గ్రామపంచాయతీలలో 37492 ఓటర్లు ఉండగా 140 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటిలో భద్రవరం గ్రామంలో 1962 మంది ఓటర్లు 10 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. అలాగే సి రాయవరం లో 787 ఓటర్లకు గాను 8 పోలింగ్ స్టేషన్లు, తూర్పు లక్ష్మీపురం 1441 ఓటర్లకు 10 పోలింగ్ స్టేషన్లు, జె. అన్నవరం 2659 ఓటర్లు 12 పోలింగ్ స్టేషన్లు, లింగంపర్తి 8314 ఓటర్లు 16 పోలింగ్ స్టేషన్లు, మర్రి వీడు 2563 ఓటర్లు 12 పోలింగ్ స్టేషన్లు, పెద్దనాపల్లి 4814 ఓటర్లు 14 పోలింగ్ స్టేషన్లు, పేరవరం 2348 ఓటర్లు 10 పోలింగ్ స్టేషన్లు, రమణయ్యపేట 1262 ఓటర్లు 10 పోలింగ్ స్టేషన్లు, సిరిపురం 3292 ఓటర్లు 12 పోలింగ్ స్టేషన్లు, తిరుమాలి 3548 ఓటర్లు 12 పోలింగ్ స్టేషన్లు, యర్రవరం4502 ఓటర్లకు 14 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం సిద్ధం చేసిన వాటర్ జాబితా పోలింగ్ స్టేషన్లో పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలని ఎండిఓ రామరాజు వర్మ నాయకులకు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ నుంచి గొల్లపల్లి నరసింహామూర్తి, మైరాల కనకారావు, జనసేన పార్టీ నుండి పెంటకోట మోహన్, గంగిరెడ్ల మణికంఠ, వైసీపీ నుంచి గొల్లపల్లి సురేష్, గొంతిన సురేష్, బిజెపి నుండి గునిశెట్టి శ్రీనివాస్, గట్టెం వెంకటరమణ తదితర పార్టీ ప్రతినిధులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

